సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 3 । మార్చి । 2024

I



'బుల్లయ్య' స్వర్ణోత్సవం నేడు

డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు. IIలో



కోడూరులో ఎంఎస్ఎంఈ..

కోడూరులో ఎంఎస్ఎంఈ పార్కు లే అవుట్, ఏపీఐఐసీ పరిపాలన భవనం శనివారం ప్రారంభమైంది. IIలో

ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీ



రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జీవీఎంసీ పరిధిలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీ చేస్తున్నట్టు కమిషనర్ సాయికాంత్‌వర్మ తెలిపారు. IIలో

న్యూస్‌రీల్

ట్రాఫిక్ ఏసీపీగా వాసుదేవ్ బాధ్యతల స్వీకరణ



విశాఖ సిటీ : నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో జోన్–1 ట్రాఫిక్ ఏసీపీగా ఎస్. వాసుదేవరాజు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన జాన్ మనోహర్ రెండు రోజుల క్రితం పదవీ విరమణ పొందారు. దీంతో ఆయన స్థానంలో శ్రీకాకుళం జిల్లా దిశ డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న వాసుదేవ్‌ను ప్రభుత్వం నియమించింది. 1991 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన ఆయన ఉత్తరాంధ్ర జిల్లాల్లో పలు స్టేషన్లలో పనిచేశారు. 2007లో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి లభించింది. సాలూరు, చీపురుపల్లి స్టేషన్లలోనే కాకుండా విశాఖలో కూడా మల్కాపురం, గాజువాక, హార్బర్ స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. 2020లో డీఎస్పీగా పదోన్నతి లభించి శ్రీకాకుళం దిశలో మూడున్నరేళ్లు పనిచేశారు.

పోక్సో కోర్టు స్పెషల్ పీపీ కృష్ణకు అవార్డు



అవార్డు అందుకుంటున్న పోక్సో కోర్టు స్పెషల్ పీపీ కరణం కృష్ణ

విశాఖ సిటీ : విశాఖ ప్రత్యేక పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ పాసిక్యూటర్ కరణం కృష్ణకు ఉత్తమ ప్రతిభ అవార్డు లభించింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ రాష్ట్ర స్థాయి సదస్సు శనివారం విజయవాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోక్సో కేసుల్లో నిందితులకు త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా చేసిన విశాఖ పోక్సో కోర్టు స్పెషల్ పీపీని అభినందించారు. అడ్వకేట్ జనరల్ శ్రీరామ్, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్స్ సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా కరణం కృష్ణ ఉత్తమ ప్రతిభా అవార్డును అందజేశారు.

7న జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

మహారాణిపేట : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు ఈనెల 7న ఉదయం 10 గంటలకు జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన నిర్వహించనున్నట్టు జెడ్పీ సీఈఓ ఎం.పోలినాయుడు తెలిపారు. ఉదయం 10 గంటలకు 2, 5వ స్థాయీ సంఘాల సమావేశాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు 4, 3వ స్థాయీ సంఘాలు, మధ్యాహ్నం 12 గంటలకు 1, 6, 7వ స్థాయీ సంఘాల సమావేశాలు జరుగుతాయని వివరించారు. జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

సంపత్ వినాయగర్ ఆలయ ఈవోగా శిరీష



బాధ్యతలు స్వీకరిస్తున్న శిరీష

సీతమ్మధార : ఆశీలమెట్టలోని సంపత్ వినాయగర్ ఆలయ ఈవోగా శిరీష నియమితులయ్యారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం ఆమె విశాఖ జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కనకమహాలక్ష్మి ఆలయ ఈవోగా పనిచేశారు. సంపత్ వినాయగర్ ఫౌండర్ చోళన్‌కు ఐదేళ్లు పూర్తికావడంతో ప్రభుత్వం ఆయన స్థానంలో శిరీషను నియమించింది. చోళన్ వద్ద నుంచి శనివారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఆమెను సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆనందాల లోగిళ్లు

- టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవంతో సంతోషంగా లబ్ధిదారులు
- పేదల సొంతింటి కలను సాకారం చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- పద్మనాభనగర్‌లో 816 ఇళ్లను ప్రారంభించిన ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి
- ములగాడలో 336 మంది లబ్ధిదారులకు పత్రాలు అందించిన సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



పద్మనాభనగర్‌లో లబ్ధిదారులకు ఇంటి తాళం, వస్త్రాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎంపీ, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్, విశాఖ పార్లమెంట్ పరిశీలకుడు మళ్ల విజయప్రసాద్ తదితరులు



లబ్ధిదారుల ఆనందహేళ

గోపాలపట్నం/మల్కాపురం: పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారు. గత టీడీపీ ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన విషయంలో ఘోరంగా విఫలమైంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేదలందరికీ గూడు కల్పించడమే లక్ష్యంగా అనేక చర్యలు చేపట్టింది. పట్టణ పేదల కోసం నిర్మించిన వేలాది టిడ్కో ఇళ్లను ఇప్పటికే లబ్ధిదారులకు అందజేసింది. తాజాగా జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్‌లో 816, 58వ వార్డులోని ములగాడలో 336 టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు. పద్మనాభనగర్‌లో టిడ్కో గృహ సముదాయాన్ని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు, ఇంటి తాళాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు. ఇక్కడ రూ.56 కోట్లతో 816 గృహాలను నిర్మించినట్లు వై.వి. సుబ్బారెడ్డి తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో రూ.230 కోట్లతో 3,216 టిడ్కో గృహాలు నిర్మించినట్లు వెల్లడించారు. ములగాడ వద్ద నిర్మించిన 336 టిడ్కో ఇళ్ల సముదాయాన్ని పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఒక్క రూపాయి రిజిస్ట్రేషన్ చార్జీతో లబ్ధిదారులకు ఇళ్లు అందజేసినట్లు తెలిపారు. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు మళ్ల విజయప్రసాద్, పశ్చిమ పరిశీలకుడు ఎస్ఏ రెహమాన్, టిడ్కో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రసన్నకుమార్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కలదిండి బద్రీనాథ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

మా కల నెరవేరింది



ఎనిమిదేళ్లుగా ఇంటి కోసం ఎదురుచూస్తున్నాం. ఈ రోజు మా కల నెరవేరింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరిగాయి. ఇంటి తాళాలు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది.

– అంగటి లక్ష్మి, లక్ష్మీనగర్, గోపాలపట్నం

సందడిగా గృహ ప్రవేశం



గృహ ప్రవేశం ఎంతో సందడిగా సాగింది. అందరితో కలసి సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొనడం ఆనందాన్ని కలిగించింది. సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరిపించిన ఆడారి ఆనంద్‌కుమార్‌కు ధన్యవాదాలు. ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు, కొత్త దుస్తులు అందించారు.

– ఆరిపాక కృష్ణ కుమారి, ఆదర్శనగర్, కొత్తపాలెం

సీఎం జగన్ వల్లే మాకు సొంతిల్లు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం నేడు ఇంటిని, రిజిస్ట్రేషన్ పత్రాలను అందించారు. సొంతింటి కల నెరవేరడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన రుణం తీర్చుకోలేనిది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వల్లే మాకు సొంతిల్లు సాధ్యమైంది.

– బత్తిల రమణమ్మ, లబ్ధిదారు, కోరమాండల్ ప్రాంతం

చాలా ఆనందంగా ఉంది



గత ప్రభుత్వ హయాంలో అనేక మార్లు ఇంటి కోసం తిరిగాను. ఫలితం లేకపోయింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మా అర్హతను చూసి ఇంటిని మంజూరు చేశారు. చాలా ఆనందంగా ఉంది. సీఎం జగన్‌కు ధన్యవాదాలు.

– నంది చిలకమ్మ, లబ్ధిదారు, మల్కాపురం

5న విశాఖకు సీఎం జగన్

- వైజాగ్ భవిష్యత్‌పై వాణిజ్యవేత్తలతో సమావేశం కానున్న ముఖ్యమంత్రి
- రాడిసన్ బ్లూలో వైజాగ్ విజన్.. ఫ్యూచర్ విశాఖ పేరుతో సదస్సు
- వి–కన్వెన్షన్‌లో యువతతో ముఖాముఖి
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్



వాణిజ్య, పారిశ్రామికవేత్తలతో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్, కలెక్టర్ మల్లికార్జున

సాక్షి, విశాఖపట్నం: విశాఖ నగరానికి ఉజ్వల భవితను అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 5న విశాఖలో సీఎం పర్యటించనున్నారు. విజన్ వైజాగ్.. ఫ్యూచర్ విశాఖ పేరుతో 5న వివిధ రంగాల వాణిజ్య, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. సీఎం పర్యటన నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వాణిజ్య, వ్యాపారవేత్తలతో శనివారం కలెక్టర్ మల్లికార్జునతో కలసి ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అమర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిశ్రమలు, ఐటీ, సీఐఐ, వివిధ అసోసియేషన్లు, రియల్ ఎస్టేట్, స్కూళ్లు, కళాశాలలు, లాజిస్టిక్స్, ఆస్పత్రులు, పర్యాటకం తదితర రంగాల ప్రముఖులతో సమావేశమవుతారని మంత్రి వివరించారు. విజన్ వైజాగ్.. పేరిట భవిష్యత్‌లో విశాఖ ఎలా ఉండబోతుంది.. రానున్న కాలంలో చేపట్టే కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరిస్తూ.. వాణిజ్య వేత్తలతో చర్చిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 2 వేల మంది వివిధ రంగాలకు చెందిన వాణిజ్య, పారిశ్రామికవేత్తలు హాజరుకానున్న నేపథ్యంలో సమన్వయ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.జిల్లా అధికారులు, పరిశ్రమలు, ఐటీ, సీఐఐ, వివిధ అసోసియేషన్లు, రియల్ ఎస్టేట్స్, స్కూళ్లు, కాలేజీలు, ఆస్పత్రులు, లాజిస్టిక్స్, టూరిజం తదితర రంగాల వాణిజ్య, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. రూ. 1500 కోట్లతో నగరంలో వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని మంత్రి తెలిపారు.

ఏర్పాట్ల పరిశీలన

సీఎం వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున శనివారం పరిశీలించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఇతర అధికారులతో కలిసి రాడిసన్ బ్లూ హోటల్, వి–కన్వెన్షన్ హాళ్లను పరిశీలించారు. విజన్ వైజాగ్ పేరుతో రాడిసన్ బ్లూ హోటల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికులు హాజరుకానున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం పీఎంపాలెంలోని వి–కన్వెన్షన్ హాలుకు చేరుకుని అక్కడ ఏర్పాట్లను గమనించారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఉపాధి, సీడాప్ ఆధ్వర్యంలో ఉపాధి పొందిన యువతతో ఇక్కడ సీఎం జగన్ సమావేశమవుతారు. తర్వాత రుషికొండ హరిత రిసార్ట్స్ సమీపంలోని హెలిప్యాడ్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి రాడిసన్ బ్లూ హోటల్, వి– కన్వెన్షన్ హాలుకు ముఖ్యమంత్రి చేరుకునే రూట్ మ్యాప్ గురించి చర్చించారు.

నేడే పల్స్ పోలియో

- ఐదేళ్లలోపు పిల్లలకు కచ్చితంగా చుక్కలు వేయించాలి
- డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు సూచన



డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు

మహారాణిపేట: జిల్లా వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. అన్ని గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అన్ని వార్డు/గ్రామ సచివాలయాల్లో పోలియో చుక్కలు వేస్తామన్నారు. 0–5 వయసులోపు గల 2,08,163 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 2,65,820 డోసులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లాలో 1,002 పోలింగ్ కేంద్రాలు, 74 మొబైల్ బృందాలు పని చేస్తున్నట్లు వెల్లడించారు. 4,220 మంది వ్యాక్సినేటర్లు, 92 మంది పర్యవేక్షణ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.

నేను లోకల్..



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మంత్రి అమర్, విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి బొత్స ఝాన్సీ



బొత్స ఝాన్సీకి అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందజేస్తున్న ఆలయ సిబ్బంది

- వైఎస్సార్ సీపీ విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి బొత్స ఝాన్సీ

డాబాగార్డెన్స్: తాను విశాఖ వాసినేనని, ఇక్కడి పరిస్థితులు, సమస్యలన్నింటిపై తనకు పూర్తి అవగాహన ఉందని వైఎస్సార్ సీపీ విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి బొత్స ఝాన్సీ అన్నారు. ఉత్తరాంధ్ర కల్పవల్లి, విశాఖ వాసుల ఆరాధ్యదైవం కనకమహాలక్ష్మిని శనివారం మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌తో కలసి ఆమె దర్శించుకుని.. ప్రత్యేక పూజలు జరిపారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. వీరిచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం వేద ఆశీర్వచనం, ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గుడివాడ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. బొత్స ఝాన్సీ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపొందేందుకు కలసి కట్టుగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అంతర డివిజన్ల క్రీడలు ప్రారంభం



పరుగు పోటీల్లో పోలీస్ సిబ్బంది



పోటీలను ప్రారంభిస్తున్న సీపీ రవిశంకర్

విశాఖ స్పోర్ట్స్ : సిటీ పోలీస్ అంతర డివిజన్ల వార్షిక స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌ను నగర పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ శనివారం ప్రారంభించారు. పోలీస్ బ్యారెక్స్ గ్రౌండ్‌లో మూడు రోజుల పాటు జరగనున్న ఈ మీట్‌లో పది జట్లు పోటీపడనున్నాయి. తొలుత జట్లు మార్చ్‌పాస్ట్ నిర్వహించగా సీపీ గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసులు ఫిట్‌నెస్‌పై దృష్టిసారించాలన్నారు. పోలీసుల్లో సైతం అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నవారు ఉన్నారన్నారు. జాయింట్ సీపీ ఫకీరప్ప మాట్లాడుతూ క్రీడలు ప్రతిమనిషికి మానసికంగా, శారీరకంగా ఎంతో ముఖ్యమన్నారు. 800 మీటర్ల పురుషుల పరుగును నగర సీపీ ప్రారంభించగా.. మహిళల పరుగును క్రైమ్ డీసీపీ పి.వెంకటరత్నం ప్రారంభించారు. అనంతరం విజేతలకు మెడల్స్ అందించారు. కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ డీసీపీ–1 మణికంఠ, డీసీపీ–2 ఎం.సత్తిబాబు, ఏడీసీపీ, ఏసీపీలు, సీఐలు, ఆర్ఐలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్, గేమ్స్ ఇలా..

మెన్, వుమెన్‌కు అథ్లెటిక్స్ ట్రాక్ ఫీల్డ్‌లో స్ప్రింట్స్ నుంచి పది వేల మీటర్ల పరుగు పోటీలు జరగనున్నాయి. త్రోస్, జంప్స్‌తో పాటు వుమెన్‌కు వంద మీటర్ల రిలే పరుగు.. మెన్‌కు 400 మీటర్ల రిలే సైతం నిర్వహించనున్నారు. బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్‌తో పాటు బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, తాడుగుంజాట పోటీలు జరగనున్నాయి.

పోటీపడేది వీరే..

వెస్ట్ సబ్ డివిజన్, ట్రాఫిక్ డివిజన్, సౌత్ సబ్‌డివిజన్, నార్త్‌సబ్ డివిజన్, హార్బర్ సబ్ డివిజన్, ఈస్ట్ సబ్ డివిజన్, బ్యాండ్ టీమ్, ద్వారకా సబ్‌డివిజన్, క్రైమ్ సబ్‌డివిజన్, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ డివిజన్ల జట్లు ఈ పోటీల్లో తలపడుతున్నాయి. మినిస్ట్రీయల్ స్టాఫ్ సైతం ఈ పోటీల్లో పాల్గొనున్నారు.

నేడు ఉక్కు కార్మికుల మహా పాదయాత్ర

ఉక్కునగరం: ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహా పాదయాత్ర నిర్వహించనున్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మూడేళ్లుగా జరుగుతున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలకు కూర్మన్నపాలెం దీక్ష శిబిరం నుంచి జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర చేయనున్నారు. ఇందులో ఉక్కు ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనున్నారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులను పాదయాత్రకు ఆహ్వానించారు. పాదయాత్రలో ఉక్కు ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు తమ కుటుంబ సభ్యులతో పాల్గొనాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు కోరారు.

కిలాడీ సౌమ్య అరెస్ట్



- మెయిన్ 5లో

సెకండియర్ పరీక్షలకు 99 శాతం హాజరు

విశాఖ విద్య : ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శనివారం సెకండ్ లాంగ్వేజ్ తెలుగు/ సంస్కృతం పరీక్ష జిల్లాలోని 93 కేంద్రాల్లో జరిగింది. ఈ పరీక్షకు 99 శాతం హాజరు నమోదైంది. జనరల్ కోర్సు విద్యార్థులు 35,873 మందికి గాను 35,469 మంది, ఒకేషనల్ 1,407 మందికి 1,371 మంది విద్యార్థులు హాజరయ్యారు. జనరల్, ఒకేషనల్ కోర్సులు కలిపి మొత్తం 37,280 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, 36,840 మంది పరీక్షకు హాజరైనట్లు ఇంటర్మీడియెట్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి పి.మురళీధర్ వెల్లడించారు.

బుల్లయ్య కళాశాల స్వర్ణోత్సవాలు నేడు

సీతంపేట : డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నట్టు కళాశాల సెక్రటరి కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ తెలిపారు. కళాశాలలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ 1973లో రెండు రేకుల షెడ్‌ల్లో కేవలం బీకామ్ కోర్సుతో 120 మంది విద్యార్థులతో ప్రారంభమైన కళాశాల గడిచిన ఐదు దశాబ్దాల ప్రయాణంలో 450 మంది ఫ్యాకల్టీ, 6,500 మంది విద్యార్థులతో వెలుగొందుతుందన్నారు. 1978లో జూనియర్ కళాశాల, 87–88 బీఎస్సీ, బీఏ, 94లో పీజీ, 2010లో ఇంజనీరింగ్ కోర్సులు ప్రారంభించడం జరిగిందన్నారు. కళాశాల విద్యతో పాటు వివిధ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ కళాశాల కలిగి ఉందని, సుమారు 900 మంది క్యాడెట్స్ ఉన్నారని తెలిపారు. ఏయూ అనుబంధంగా ఉన్న కళాశాలకు నాక్ ఏ గ్రేడ్ గుర్తింపు ఉందని, త్వరలో అటానమస్ కళాశాలగా గుర్తింపుపొందేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆదివారం జరగనున్న గోల్డెన్‌జూబ్లీ గ్రాండ్ ఫినాలే వేడుకలకు కళాశాల ఫౌండేషన్ చైర్మన్, పూర్వ ఐఏఎస్ అధికారి జయభారత్‌రెడ్డి, బీవీఆర్ మోహన్ రెడ్డి, ఏయూ వీసీ పి.వి.జి.డి.ప్రసాద్‌రెడ్డి, జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, ప్రొఫెసర్ కె.సి.రెడ్డి పాల్గొంటారని తెలిపారు. స్వర్ణోత్సవాల్లో భాగంగా శనివారం కాలేజీ విద్యార్థులు బీచ్‌రోడ్డులో స్వర్ణోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆర్కే బీచ్ నుంచి వైఎంసీఏ వరకు సాగిన ఈ ర్యాలీని కాలేజీ కార్యదర్శి జి.మధుకుమార్ జెండా ఊపి ప్రారంభించారు.

ఎంఎస్ఎంఈ పార్కు లే అవుట్ ప్రారంభం

సాక్షి, అనకాపల్లి: కోడూరులో ఎంఎస్ఎంఈ పార్కు లే అవుట్, ఏపీఐఐసీ అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని శనివారం మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ప్రారంభించారు. 2022 అక్టోబర్ 30న ఎంఎస్ఎంఈ పార్కుకు భూమి పూజ చేశారు. 2023 మార్చిలో ఈ లే అవుట్, నిర్మాణ పనులను ప్రారంభించారు. సరిగ్గా సంవత్సర కాలంలోనే ప్లాట్లను అభివృద్ధి చేయడమే కాకుండా రూ.40.57 కోట్లతో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించారు. మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ..ఇప్పుడు ఈ లే అవుట్‌లో ఎంఎస్ఎంఈ పార్క్ చిన్న తరహా పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి రానుందన్నారు. చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేయూతను అందిస్తోందని, అనకాపల్లి నియోజకవర్గ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయని తెలిపారు. గత ప్రభుత్వాలు ఇటువంటి ఆలోచనలు చేయలేదని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో సీఎం వైఎస్ జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు ఒక్కొక్కటిగా సత్ఫలితాలిస్తూ.. అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. ఎంఎస్ఎంఈ పార్కుతో పాటు ఏపీఐఐసీ అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని కూడా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ, జిల్లా పరిశ్రమల అధికారులు త్రీనాథ్, శ్రీధర్‌లు పాల్గొన్నారు.



కోడూరులో ఎంఎస్ఎంఈ పార్కు లేఅవుట్‌ను ప్రారంభించిన పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

గంజాయి తరలిస్తున్న ఇద్దరు మహిళల అరెస్టు

తాటిచెట్లపాలెం : విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు మహిళలను గవర్నమెంట్ రైల్వే పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం. జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో జీఆర్పీ ఎస్ఐ ఎం.మధుసూదనరావు సిబ్బందితో కలసి విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఢిల్లీకి చెందిన కవితాదేవి, రజన బ్యాగుల్లో సుమారు 28 కేజీల గంజాయిని గుర్తించారు. ఈ గంజాయిని విశాఖ మీదుగా ఢిల్లీకి తీసుకువెళ్తున్నట్లు విచారణలో తెలిపారని, వారిని రిమాండు నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు జీఆర్పీ ఎస్ఐ తెలిపారు.

రైలు నుంచి జారి..గుండెపోటుతో..

- దువ్వాడ స్టేషన్‌లో కోయంబత్తూరు వాసి మృతి

టఅగనంపూడి: కోయంబత్తూరుకు చెందిన ఓ వ్యక్తి దువ్వాడ రైల్వేస్టేషన్‌లో కాలుజారి రైలు కింద పడి.. తర్వాత గుండెపోటుతో మరణించాడు. దువ్వాడ జీఆర్పీ హెచ్‌సీ రాజు తెలిపిన వివరాలివీ.. కోయంబత్తూరుకు చెందిన కాళిదాస్(40) బొకారో ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తున్నాడు. శనివారం ఉదయం 10.30 గంటలకు దువ్వాడ రైల్వేస్టేషన్‌కు వచ్చే సరికి ఆయన కదులుతున్న రైలు నుంచి జారి రైలు కిందకు దొర్లిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన ప్రయాణికులు వెంటనే చైన్ లాగడంతో రైలు నిలిచిపోయింది. వెంటనే జీఆర్పీ సిబ్బంది, ప్రయాణికులు కాళిదాస్‌ను బయటకు తీసే ప్రయత్నం చేయగా.. ఆయనే రైలు కింది నుంచి బయటకు వచ్చి వేరే పట్టాలపై కూర్చుండిపోయాడు. అప్పటికే ఆందోళనలో ఉన్న కాళిదాస్‌కు ఆయాసం రాగా.. జీఆర్పీ సిబ్బంది స్ట్రెచర్‌పై ఎక్కించే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే మృతి చెందాడు. జీఆర్పీ సిబ్బంది కేసు నమోదు చేసి.. అతని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కు తరలించారు. కాళిదాసు జేబులో లభించిన ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ ఆధారంగా అతని బంధువులకు సమాచారం అందించారు.



కాళిదాస్ మృతదేహం

లారీ ఢీకొని యువకుడి మృతి

- తన అన్నయ్య వివాహ ఆహ్వాన కార్డులు పంచేందుకు వెళ్తుండగా ఘటన

సబ్బవరం: అనకాపల్లి–ఆనందపురం హైవేపై ఇరువాడ సమీపంలో బైక్‌ను లారీ ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. విజయనగరం జిల్లా బొబ్బిలి సమీపంలోని కోమటిపల్లికి చెందిన సింగరాతి సత్యనారాయణ(23) తన అన్నయ్య ఈశ్వరరావుతో కలిసి దువ్వాడ సమీపంలోని ఓ కేటరింగ్ సర్వీస్‌లో కుక్‌లుగా పనిచేస్తున్నారు. ఈశ్వరరావుకు ఈ నెల 27న వివాహం నిశ్చయమైంది. దీంతో వీరిద్దరూ శుక్రవారం రాత్రి అనకాపల్లిలోని స్నేహితుడికి పెళ్లి కార్డు ఇవ్వడానికి వెళ్లి.. రాత్రి అక్కడే బస చేశారు. వివాహ ఆహ్వాన కార్డులు పంచేందుకు శనివారం ఉదయం 8.30 గంటల సమయంలో సత్యనారాయణ ఒక్కడే బైక్‌పై తన స్వగ్రామం బయలుదేరాడు. సర్వీస్‌రోడ్డులో అనకాపల్లి నుంచి పెందుర్తి వైపు వెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న క్వారీ లారీ బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై నుంచి అతను పడిపోగా.. అదే సమయంలో వెనకనే వస్తున్న డంపర్ లారీ అతనిపై నుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి తండ్రి సింహాచలం, తల్లి పద్మ, సోదరి దాలమ్మ ఉన్నారు. సత్యానారాయణ సోదరుడు ఈశ్వరరావు ఫిర్యాదు మేరకు సబ్బవరం సీఐ పిన్నంటి రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహన్ని అనకాపల్లిలోని ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు.

ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీ

- పన్ను బకాయిదారులకు సదావకాశం
- జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ

డాబాగార్డెన్స్: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జీవీఎంసీ పరిధిలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీ చేస్తున్నట్టు కమిషనర్ సాయికాంత్‌వర్మ తెలిపారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల మొత్తం పన్ను 2024 మార్చి 31లోపు చెల్లిస్తే.. వాటిపై విధించిన వడ్డీ మాఫీ పొందవచ్చని సూచించారు. నగర పరిధిలోని గృహ యజమానులు, ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపుదారులు ప్రభుత్వం కల్పించిన ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

ఇలా పన్నులు చెల్లించొచ్చు..

వార్డు సచివాలయాల పరిధిలోని గృహ యజమానులు.. ఇంటి వద్దకు వచ్చే సచివాలయ కార్యదర్శికి నగదు, డెబిట్/క్రెడిట్ కార్డు, యూపీఐ ద్వారా ఆస్తి పన్ను బకాయిలు చెల్లించవచ్చన్నారు. అలాగే ఐడీబీఐ సిరిపురం, ఐసీఐసీఐ ద్వారకానగర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మధురవాడ, యాక్సిస్ బ్యాంక్ రామ్‌నగర్ బ్రాంచ్‌లకు సంబంధించిన పని వేళలు, జీవీఎంసీ ప్రధాన కార్యాలయం, జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయాల్లోని సౌకర్యం కేంద్రాల్లో ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు పన్నులు చెల్లించవచ్చన్నారు. ఈ నెలలో వచ్చే అన్ని ఆదివారాలు, సాధారణ సెలవు రోజుల్లో కూడా పన్నులు చెల్లించి వడ్డీ రాయితీ పొందడమే గాక.. విశాఖ నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

గిరిజన్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్
Girijan
వుడా పార్క్ ఎదురుగా, ఈస్ట్ పాయింట్ కాలనీ, విశాఖపట్నం-17. ఫోన్:0891-2581661, ఫోన్:0891-2796164, ఇ-మెయిల్ ID:apgirijan1956@gmail.com
www.apgirijan.com

లేఖా సంఖ్యా నెం.15/2013 ఇంజనీరింగ్ తేది:02-03-2024

టెండరు ప్రకటన

ఈ సంస్థ ప్రధాన కార్యాలయము నందు మరియు వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టరు వారి బంగ్లా నందు ఆవరణ మరియు ఆఫీసు గదులు, బాత్ రూములు, మరుగు దొడ్లు ప్రతి దినము రెండు సార్లు శుభ్రపరుచుటకు మరియు మొక్కల సంరక్షణ పనులు నిర్వహించుటకు తేది.14-03-2024 మధ్యాహ్నం గం.1.30ని వరకు టెండర్లు జి.సి.సి. ప్రధాన కార్యాలయములో స్వీకరించబడును మరియు అదే రోజు మధ్యాహ్నం గం.1.30 ని.ల నుండి మ.3.00 గం.ల మధ్య తెరువబడును. సదరు టెండరు షెడ్యూలును ఈ కార్యాలయము నుండి అన్ని పనిదినములలో పొందగలరు.

జనరల్ మేనేజరు (అడ్మిన్) జి.సి.సి. లిమిటెడ్, విశాఖపట్నం.

సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

Education

■ Inter Bi.P.C. Pass! Join BPT (Doctor) & B.Sc MLT Courses in Minerva, Prathipadu, Kakinada Dist., Dr. YSRUHS & APSAHP Council. Recognised. ✆ : 73864 86669, 80741 36818 [R-253]

■ అడ్మిషన్స్: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG /B.Tech/M.Tech/MBA/MCA/MS/MBBS/D/B/M ఫార్మసీ, FAST TRACK (ఫెయిల్ స్టూడెంట్) WT'S app: PH: 7993080835. [HA-1267]

■ Mohan's Reading Room (New) / Spoken English new batch, PM Palem Ph: 9032667955/ 8309911733 [WB-52414]

DISTANCE EDUCATION

■ పారామెడికల్ ఆల్, సిద్ధ, నేచురోపతి, యోగా పంచకర్మ, యునాని ELe.Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ ఎప్రైజర్, ఫిషరీ, www.bssre.in అన్ని కోర్సులకు. ఫోన్: 99639 78632 [V- 2407]

■ ఆంధ్రా యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్: BA, B.Com, B.Sc., MA, M.Com., M.Sc., MBA & MCA అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఫోన్: 73862 63237, 90590 86040 [V-2415]

Real Estate

FLAT FOR SALE

■ Visalakshi Nagar New 2 BHK North / South Facing 860 Sft with Lift + Car Parking @ 4650 Sft. Ph : 77029 10936, 63024 55349 [V- 786723]

■ 3BHK, 1520 Sft. East facing, Flat for Sale. Green Meadows Apartment Near Fair field Marriott Hotel. NH-5 Marripalem. Ph : 94405 98888 [V- 11767]

■ Brand New Super DLX 3 B/R Flat 1900 Sft N/F 1st Floor 2 Casset A/C in Hall @ MVP Colony Sector-1. Ph : 98485 36092 [V-5462]

■ 3 BHK DLX Flat 1673 Sft N/F, Each Floor One Flat Sound & Sound Layout, Bakkannapalem, Madhurawada. Ph : 98485 36092, 95505 11155 [V-5461]

■ Flats For Sale 2BHK 1050 Sft, East & West Facing Flats, Near Sujatha Nagar, Vepagunta Area. Ph: 99088 51659, 85005 28563 [V- 1783]

■ పెందుర్తి మహిళా ప్రాంగణం అఖిలేశ్వరి హాస్పటల్ దగ్గర 2BHK 990 Sft వాస్తు, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, NE కార్నర్, 40' రోడ్స్, నార్త్, ఈస్ట్ ఫేసింగ్, HDFC లోన్స్. ఫోన్ : 92466 28802, 93965 58800 [V- 6388]

■ లంకెలపాలెం RK లేఅవుట్, 2BR, 925 Sft వాస్తు, కాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు, కార్ పార్కింగ్, లిఫ్ట్. HDFC లోన్స్. ఫోన్ : 93965 58800, 92466 28802 [V- 6389]

■ 1065 Sft, 1125 Sft 2BHK P.M pelam last bus stop 1495 Sft Gayatri College back gate Cont: 9440129192, 9908718999 [C-1242743]

FLATS FOR SALE
Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE
✆ 8184815118 8520957200

FLAT FOR SALE
2BHK 1010 Sft on 100 Feet BakkannaPalem Police Station Road Madhurawada.
SRL CONSTRUCTION
9848119711, 9848025443

FLATS FOR SALE
2 BHK FLAT 1040 Sft. with Car Parking
Launching Offer 27.5 Lakhs only
Nr.SHEELANAGAR (Joggarajupeta), GWK
80144 77999, 84650 60666

FLAT FOR SALE
❖ 2 BHK FLATS, 750 Sft, @ Seethammadhara, Ambedkar Nagar
❖ 3 BHK FLATS, 1500 Sft, @ Pedda Rushikonda
East / West Facing available
aminities : Car Parking, Lift
Siva Sai Constructions & Developers
83281 37314, 90102 14783

HOUSE FOR SALE

■ Door No.44-34-54, Nandagiri Nagar, Akkayyapalem, A3 Storied Building in 217 Sq.yds. Visakhapatnam. Contact Number : 98495 58842 [V- 2932]

■ పెందుర్తి జుత్తాడ & అక్కిరెడ్డిపాలెంలో G+3 (గ్రూప్ హౌస్) N/F, 1200 Sft 30 ఫీట్‌రోడ్ కార్ పార్కింగ్ సి.సి.కెమెరాలు బ్యాంక్‌లోన్ సదుపాయం NH-16 దగ్గరలో. ఫోన్: 99493 47651, 85229 04114 [V-797170]

■ పెందుర్తి - జుత్తాదలో 100 చ॥గ॥ E/N/Fలో సెల్లార్ + 2 BHK & మెయిన్ రోడ్డును ఆనుకొని S/E - 111, 98 చ॥గ॥లో షాపులు + 2 BHK - ఇల్లులుతో అమ్మకం. ఫోన్ : 70750 16888 [V-3034]

■ పెందుర్తి - మారుతి షోరూం వెనుక సాయిపురం లే అవుట్‌లో 125 చ॥గ॥ S/F (1), N/F (2) సెల్లార్ + 2 BHK క్రొత్త ఇల్లులు అమ్మకం. లోన్ సౌకర్యం. ఫోన్ : 99854 49346, 98853 57879 [V-3027]

■ 400 Sq.yds (60x60) House South Facing For Sale at Sujathanagar 300 Meters From BRTS Per Sq.yds : 62000. Cont : 99599 13209, 90003 08662 [V-11703]

■ శృంగవరపుకోట, విజయనగరం జిల్లా, శృంగవరపుకోట పెద్ద వీధిలో 3 అంతస్తుల కొత్త Building ప్రతి అంతస్తు 1000 చ॥అ॥ అమ్మకమునకు కలదు. కాంటాక్ట్ 6300443687 [S-1260545]

LAND FOR SALE

■ 10 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. విజయనగరం జిల్లా, బాడంగి మండలం, కోడూరు గ్రామం. ఫోన్ : 93984 79721, 94403 05444 [V- 2411]

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 6 ఎకరాల భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 63094 13937 [V-1936]

3BHK FLATS SALE
new 1350 sft WEST facing only
@ SEETHANNA GARDENS near Punjab Hotel Jn.
MADHAVADHARA
Ready to occupy
9849999393, 9550255999

FLATS FOR SALE
Ready to Occupy, MVP Colony, 3 BHK, Each floor single Flat, 2300 Sft. Luxury New Flats, North Facing like individual House (Flats) with premium specifications at Sector-11, MVP Colony, Visakhapatnam.
9000922731, 9866122731

FLATS FOR SALE
@ MADHURAWADA Opp. WESTSIDE 300 Mtrs from NH-5, Jathara Jn.
3BHK, 1460 Sft, West Facing
Max. loan facility
SUMO HEIGHTS, VIZAG
6281747059, 9866862798

BUILDING FOR SALE / LEASE
7000 Sft. Building each floor 1680 Sft. is for Sale or Long lease for Corporate Offices, Hostel or Guest House in APHB Colony, Near Gangavaram Port Road, Pedagantyada.
98493 13116

PLOT FOR SALE

■ పరవాడ మండలం, నునపర్తి రోడ్, రావాడ గ్రామంలో 200 గజాలు ఈస్ట్ ఫేసింగ్ వుడా అప్రూవ్ స్థలం అర్జెంటుగా అమ్మకానికి కలదు. ఫోన్ : 99896 01514 [V- 2390]

■ 220 Sq.Yds VUDA Approved Plot For Sale at Gudivada Village, Near Avanthi Engg. College, Tagarapuvalasa. Ph : 92900 76667 [V-2383]

■ 267 Sq. Yrd, East Facing, VUDA, Well Developed Gated Community, Road's Electricity, Parks at Gandi Gundam NH 6 Line just 1 KM. Ph : 81067 14613 [V- 11765]

■ New 1200 Sft. Gated Community Flat 9th Floor, E/F, Swimming pool, Sub House, Zim, 3 Ac's, RO Water, Community Halls at Birla Junction, Highway facing Vizag. Ph : 93337 86999 [V- 3061]

■ విశాఖ సిటీ లిమిట్స్‌లో తక్షణమే ఇల్లు కట్టుకునే వీలుగా అన్ని సదుపాయాలతో చ॥గ॥ 6500/– లకే & సబ్బవరం హైవేపైన ఇంటి స్థలాలు కలవు. ఫోన్ : 89777 57823 [V- 2657]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్ లేఅవుట్‌లో 40 ft BT రోడ్లు, డ్రైనేజ్, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ.6500/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96988, 99498 60840 [V-1937]

■ కొత్తవలస నుండి 6KM దూరంలో లక్కంపేట గ్రామంలో టీనా గార్డెన్స్‌లో లే అవుట్‌లో 173, 176, 363 గజాలు వెస్ట్ ఫేసింగ్‌లో (30 ఫీట్ రోడ్), గజం : 2999/- మాత్రమే. డైరెక్ట్ పార్టీస్. ఫోన్ : 94402 41936, 83281 97290 [V- 797171]

■ GVMC అప్పికొండ బీచ్‌రోడ్డులో 9 లక్షలకే 133 గజాలు 150 ప్లాట్స్ కలవు. దగ్గర్లో ఇలుక్కు, బస్సులు, బజారు అన్ని కలవు. ఫోన్ : 81217 60605 [V-796984]

■ Rushikonda - Bheemili Beach Road Chepaluppada Residential Area 500-1000 Sq.yds. GVMC Limits, VUDA Panchayati Plots. Ph : 88229 09999 [V- 3641]

PLOT FOR SALE
Madhurawada International Cricket Stadium 380 Yds VUDA Site (Pothinamallayya vb Palem 612 Yds VUDA Site) (Rushikonda Taraka Rama Layout 167, 267, 700 Yds) For Sale
✆ 8179369758

3 BHK FLAT for RENT
Semi FURNISHED FLAT behind Gateway Hotel Lane Beach Road, VIZAG. Car Parking available
90325 22661

FOR RENT / LEASE
Shopping Complex at Gajapathinagaram Highway facing suitable for shops, Offices, Banks, Hotels Schools, Colleges etc..
Contact : 9440196716

■ Rusikonda - bheemili Beach Road Nr. Kapuluppada - Chepaluppada 500-1000 Sqyds Rs.13,000/- & VUDA Plot 200 Sqyds Rs. 20,000/- Syd. Ph : 88229 09999 [V- 3625]

RESTAURANT FOR SALE

■ విశాఖపట్నం నగరం నడిమధ్య మంచిగా (రన్నింగ్ కండీషన్‌లో) నడుస్తున్న రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 91772 55744, 73862 99555 [V-797133]

■ Pizza Den (Continental) Restaurant For Sale. Only For 7.5 L. 750 Sft, Limited Time, Karasa Main Road, Near Indian Oil Petrol Bunk, NAD. Ph : 63020 12530, 91548 79440 [V- 797196]

TO-LET / WANTED

■ Wanted For Rent Commercial Space or Individual Building for Old Age Home from Maddilapalem to NAD Jn. Contact : 63046 41223 [V- 696]

TO - LET

■ 3 BHK, East Facing, With Car Parking, 2 Lifts, C-Block, Flat : 301, Sri Lakshmi Apartments, Sree Complex, In - Between Medicover and CMR Function Hall, Facing Hiway, Venkojipalem. Ph : 97013 47893 [V- 797130]

■ Office / Commercial 3 BHK, 1500 Sft., Ground Floor HIG-1 A/ 188 Beach Road (Nr.Arch) Sagarnagar. Contact : 90000 39223, 98852 46856 [V- 797197]

■ For Rent: Kakani Nagar Near Vizag Airport 2 Bed Room Air Conditioned, Fully Furnished Apartment 1st Floor, Lift, Rent: 17000 Ph: 9553333528. [HA-1293]

Services

ASTROLOGY

■ ప్రేమ వశీకరణ, పెళ్లి ఆలస్యం, శత్రు బాధ, భార్యా భర్తల సమస్యలు మొదలగు వాటి కొరకు సంప్రదించండి కాళీ మాత్రికం. ఫోన్ : 83749 42108 [V- 791155]

లోన్స్ మేళా
EASY HOME LOAN + REG CHARGES + SUBSIDY
WITH LOWEST RATE OF INTEREST
లోన్స్ ఇవ్వబడును
0% PROCESSING FEE
సబ్సిడీ ఫ్రీ గా పొందండి
9281043854
9281043855
BHARAT BANK
TOLL FREE : 1800 891 4234

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11574]

ALCOHOL

■ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి త్రాగే వారికి తెలియకుండా మా ఆయుర్వేదిక మందుతో మాన్పించవచ్చు సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్. 96528 99899. [HA-899]

BUSINESS OFFER

■ We Provide Best Options For Your Office with Modest Prices and Near to City Center. we are Launching on April- 5. So Interested may Please Visit and Register Now your Office Space M.V.P Colony. Ph : 99853 75785 [V- 786724]

■ రెస్టారెంట్ బిజినెస్ పెట్టాలని ఉందా? ఫ్రాంచైజ్ కొరకు మా వద్ద 4 బ్రాండ్లు ఉన్నాయి. వివరాలకై సంప్రదించండి: 8328433913. [HA-2385]

■ Carvan for Sales and Election champing Lease. For more details. Contact Ph: 76759 50509 / 98858 84213 [B-3088]

MARRIAGE BUREAU

■ మాల క్రిష్టియన్స్, 2nd మ్యాచ్ వయస్సు 33, 5-5H, డిగ్రీ చదివిన వధువుకి వరుడు ఎంప్లాయి కావలెను ✆ : 96769 82230 [R-1151709]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అప్పయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 797134]

తాజా వార్తలకోసం లాగ్ఇన్ అవ్వండి www.sakshi.com

TOURS & TRAVELS

■ KSN శర్మ టూర్స్ సంపూర్ణ భారతదేశ యాత్ర, ముక్తినాథ్, పశుపతీనాథ్, చార్‌ధామ్, మానస సరోవర్, అమర్‌నాథ్, 12 జ్యోతిర్లింగములు, 5 ద్వారకలు బయలుదేరు తేది 26-5-2024 ఆదివారం. గమనిక : వైశాఖ శుద్ధ ఏకాదశి 19-5-24, 20 తేదీలలో నైమిసారణ్యంలో లక్ష వత్తీ వ్రతం కలదు. సంప్ర : 94403 67464 [V- 695]

Wanted

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు డాక్యుమెంట్ కలెక్షన్ మేనేజర్స్, ప్రోసెసింగ్ మేనేజర్స్, బ్రాంచ్ మేనేజర్స్, టెలీకాలర్స్, రిసప్షనిస్ట్, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ M/F కావలెను. వయస్సు : 28 సం॥లు లోపు, జీతం : 20K to 30K, భోజనం వసతి కలదు. ఫోన్ : 70956 48206 [V- 786713]

■ ఏన్షియన్ట్ కెరీర్ కన్సల్టెన్సీ ఉద్యోగ అవకాశాలు, M/F వయస్సు 18+, ఆకర్షణీయమైన జీతం కలదు. ఆసక్తి వున్న వారు మాత్రమే సంప్ర॥ 8019520131 [G-8693]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 9059663584. [M-1233862]

■ VIPల ఇళ్ళ వద్దనే ఉండి పెద్దవారిని, వృద్ధులను చూసుకొనుటకు సర్టిఫైడ్ నర్సులు, కేర్ టేకర్స్ (M/F), ఆయాలు విజయవాడకి కావలెను. మంచి జీతం + వసతి + భోజనం. ✆ 91608 35559, 98850 25559 [B-709]

■ గాజువాక సనత్‌నగర్‌లో ఇంట్లో ఇద్దరికి ఒక పూట వంట చేయుటకు ఆడమనిషి కావలెను. జీతం : 3,500/–. సంప్రదించండి : 94903 63850 [V- 797195]

■ బోయపాలెం నుండి విశాఖపట్నం సిటీ మరియు తగరపువలస పరిసర ప్రాంతాల్లో వాటర్ క్యాన్లు మరియు బాటిల్స్ వేయుటకు అనుభవం వున్న డ్రైవర్ కావలెను. ఫోన్ : 96031 12323, 77804 60929 [V- 797135]

■ Wanted Experienced Driver for SUV Good Salary Contact : 81471 75176 [V- 11777]

■ Wanted Mother Teachers to Teach for Classes Nur. to 5th (EM) and Receptionist for front Office. Salary : Neg. contact Sri Gayatri Vidyanilayam, Sector-3, MVP Colony. Ph : 91824 11847, 92466 12798 [V- 36516]

■ Wanted (Male / Female) Experienced Marketing Executives, Managers, PROs and Agents, Part time or Full Time. Ph : 93464 10329 [V- 2421]

■ Full / Part time Work డ్వాక్రా గ్రూప్ మహిళలకు / వికలాంగులకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి శ్రీ అబ్దుల్ కలాం గారితో అవార్డు పొందిన ఇండియన్ కంపెనీ ప్రొడక్ట్స్ పెట్టుబడి లేకుండా "సూపర్ మార్కెట్" ఫోన్ : 90001 09200 [V- 11882]

■ Wanted Experience Telecallers for Collections Visakhapatnam. Contact Number : 77805 31213 [V-11855]

■ ఇండిపెండెంట్ బిజినెస్ ఆఫర్ పెట్టుబడి లేదు అద్భుత అవకాశం. పార్ట్ / ఫుల్ టైం వర్క్ చేస్తూ అధిక ఆదాయాన్ని సంపాదించండి, ట్రైనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును, వ్యాపారస్థులు, రిటైర్డ్ పర్సన్స్, గృహిణులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రొఫెషనల్స్ 18 సం॥ వయస్సు దాటిన ఆసక్తి గలవారు సంప్రదించండి : 80993 66661, 76718 25575 [V- 6420]

■ ఆఫీస్ నందు కంప్యూటర్ వర్క్ చేయుటకు సిస్టమ్ ఆపరేటర్ Female మరియు టెలీకాలర్స్ కావలెను. కార్ డ్రైవర్ Male కావలెను. ఫోన్ : 95536 58888 [V-786731]

■ కొత్తవలస దగ్గర మా డైరి ఫామ్‌లో ఉండి పాలు తీయుటకు, ఆవులు సంరక్షణ చేయుటకు భార్య, భర్తలు కావలెను. ఉచిత గృహం ఇచ్చి నెలకు 18,000/– ఇవ్వబడును. ఫోన్: 93471 33239 [V-797194]

■ భీమవరం ప్రముఖ ఈవెంట్ నందు ఫుల్‌టైమ్ పనిచేయుటకు వెల్కమ్ గర్ల్స్, కేటరింగ్ గర్ల్స్ కావలెను. Age : 18-28, జీతం : 25,000/- to 30,000/-, రూమ్ & భోజనం సదుపాయం కలదు. ఫోన్ : 90632 85565 [V-775101]

■ Vizagలో 18 సం॥ చరిత్ర కలిగిన కంపెనీ Expansion కొరకు 30 సం॥పై బడిన M/F, House Wives, Rtd Persons, Customer Relationship Managers కావలెను. Sal + Incen కలదు. ఫోన్ : 70139 58349 [V-3032]

■ నూతనంగా ప్రారంభం అయిన మా బ్రాంచ్ అల్లూరి సీతారామరాజు విగ్రహంకి దగ్గర్లో గల ప్రముఖ అగ్రగామి సంస్థలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. 1). AGM - M/F, 2). మేనేజర్స్, మేనేజర్ ట్రైనీస్ : M/F, 3). టీమ్ ఇన్‌ఛార్జ్ స్త్రీలకు మాత్రమే. అర్హత : Govt, PVT, ఇన్సూరెన్స్, మార్కెటింగ్ రంగంలో పనిచేయువారు. వయస్సు : 35, ఆదాయం + ఇతర అలవెన్స్‌లు. ఇంటర్వ్యూలో నిర్ణయించబడును. ఇంటర్వ్యూ : ఈరోజు, రేపు. 99854 61280, 94405 59401 [V-692]

■ Fresco Trading Company లో పనిచేయుటకు Executives కావలెను. 12,000 + Incentive. Qlf : Inter +. Cont : 98498 89553 [V-3824]

■ Wanted Social Media Associate Walk-in-Interview From 11 am to 5 pm MVS Silver Park, Sampath Vinayaka Temple Road, Vizag. Ph : 93915 66555 [V-17886]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం స్త్రీ/పు కావలెను. జీతం : 15-25 వేలు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సాప్ చేయగలరు. సంప్ర. 95027 12418, 90306 12463. [M-1233865]

■ NEVEREND ICE POPS కంపెనీకి MALE మార్కెటింగ్ మేనేజర్స్ / ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఏదైనా కంపెనీలో పనిచేసిన అనుభవం గల వారికి, ఆకర్షణీయమైన శాలరీ ఇవ్వబడును. సెల్ : 7348998929. [A-784572]

■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడి సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, వాచ్‌మెన్‌లు, భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-13601]

■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239062]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. ఫోన్: 9160900024 / 9640400073. [H-793697]

■ అంజన్న హోంకేర్‌లో పెద్దవారికి సేవ చేయుటకు Exp. స్త్రీ/ పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 18,000/– నుండి 25,000/– వరకు ఇవ్వబడును. Hydలో. ఫోన్: 9966568882, 9963489661 [HA-1304]

■ హైదరాబాద్ నుండి 120 కి.మీ. దూరంలో వ్యవసాయం చేయడానికి * జంటలు (భార్యాభర్తలు) ట్రాక్టర్ / డ్రైవర్స్ & ఎలక్ట్రీషియన్స్ కావలెను. సంప్ర॥ ప్రతి రోజు ఉ॥ 6 - ఉ॥9 గం॥ల వరకు. ఫోన్ 6305762058 [H-787732]

■ కళాసీలు కావలెను. జీతం: 11,000/– భువనేశ్వర్ పెయింట్స్ & హార్డ్‌వేర్ మద్రిపాలెం వైజాగ్. ఫోన్: 9703009555 [HA-31637]

■ Marketing Executive (M) For promoting building material products in Vizag. Qualification : MBA, Attractive Salary + Incentive. Ph: 9160099993 [HA-31638]

■ ప్రముఖ స్కూల్‌లో వర్క్ చేయుటకు డేటా ఎంట్రీ & కంప్యూటర్ ఫ్యాకల్టీ ఎంప్లాయిస్ కావలెను. జీతం: 18,000, విద్యార్హత: ఇంటర్ /డిగ్రీ. సెల్: 63013 32380. [A-1745]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/– సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 95736 33520,89197 39694. [M-1167540]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.